ప్రకాశం జిల్లా　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　తేదీ:20.09.2025

కాలుష్య నిర్మూలన – పర్యావరణ సంరక్షణకు మొక్కలు నాటిన ప్రకాశం జిల్లా పోలీసులు

ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర (SASA) కార్యక్రమన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు., IPS గారి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయం మరియు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డిఎస్పీ లు, సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేయడంతో పాటు చుట్టుపక్కల చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలను గుణపం, పారలతో తొలగించారు.

అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతన్నారు. వాహనాల వాడకాన్ని తగ్గించి, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని సూచించారు.

మనం పీల్చే ప్రాణవాయువు చెట్ల నుండే లభిస్తుందని, కాలుష్యం వల్ల జీవరాశులు అంతరించిపోతున్నాయని గుర్తు చేశారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.




